
చీరాల గడియార స్తంభం సెంటర్‌లో వైఎస్సార్‌కు నాయకుల నివాళులు


మార్టూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


పర్చూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు


మేదరమెట్లలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు


రేణింగవరంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి

తెలుగు ప్రజల గుండెచప్పుడు

వైఎస్సార్


వేటపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు

- వాడవాడలా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి
- వైఎస్సార్ సేవలను స్మరించుకున్న జనం
- నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

చీరాల అర్బన్/వేటపాలెం: తెలుగు ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్థానం ఇంకా పదిలంగా ఉందని మున్సిపల్ వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అన్నారు. వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అనేక మంది పరిపాలించారని, వైఎస్సార్ ఒక్కరే తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. ఆయన రాష్ట్రం కోసం చేసిన సేవలు అనిర్వచనీయమన్నారు. ప్రధానంగా ఆయన పాలన సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రాణాలు కాపాడిన మహానుభావుడన్నారు. ఉన్నత విద్య పేదలకు దూరం అవుతుందని ఆలోచించి ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేదలకు కార్పొరేట్ విద్యను అందించిన మహనీయుడన్నారు. 108 ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి విద్యారంగంలో సమూలమైన మార్పులు చేశారన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి అనేక పథకాలను తెచ్చి పేద విద్యార్థులకు మేనమామగా నిలిచారన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి, రూరల్ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వేటపాలెం మండల అధ్యక్షుడు బి.సుబ్బారావు, కౌన్సిలర్లు చీమకుర్తి బాలకృష్ణ, తోకల అనిల్, గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి జగదీష్, మల్లెల లలిత, పార్టీ నాయకులు గవిని శ్రీనివాసరావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, యాతం మేరిబాబు, శిఖా సురేష్, బుర్ల సాంబశివరావు, అక్కల శ్రీనివాసరెడ్డి, కావూరి రమణారెడ్డి, పి.ధనుంజయ్, బిట్రా శ్రీనివాసరావు, మచ్చా సువార్త, గుంటూరు వెంకటసుబ్బారావు, బక్కా అద్దంకిరెడ్డి, దివి జయరామ్, కావూరి బాలకోటిరెడ్డి, జాన్ చిరంజీవి, షేక్ మస్తాన్, పి.శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, తేళ్ల రాంబాబు, చిన్ని లీలాధర్, కోడూరి ప్రసాద్‌రెడ్డి, వాసిమళ్ల శ్రీను, వాసు, మామిడాల సుబ్బారావు, గోలి గంగాధర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి హనిమిరెడ్డి


దగ్గుబాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు


ఇంకొల్లులో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలు

■ వేటపాలెం మండల పరిధిలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దేశాయిపేటలోని గల అనాథ వృద్ధ శరణాలయలో శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, ఫలహారాలు అందజేశారు. జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి ఆధ్వర్యంలో అనాథ వృద్ధ శరణాలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చీరాల జెడ్పీటీసీ ఆకురాతి పద్మిని, బండ్ల బాబు, గుత్తి సుబ్బనాగులు, మాజీ ఎంపీటీసీ పేరిసెట్ల పద్మజ, బులసల రామలక్ష్మి, పింజల ప్రసన్న లక్ష్మి, రేణుకాదేవి, విజయరాధాదేవి, కర్ణకుమార్ స్వామి, బొడ్డు సుబ్బారావు, సజ్జా జోగేశ్వరరావు, సత్రం మల్లేశ్వరరావు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు ఆపద్బాంధవుడు వైఎస్సార్..

చినగంజాం/మార్టూరు/కారంచేడు/కారంచేడు: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించారు. కారంచేడు మండలంలోని స్వర్ణ గ్రామంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఆధ్వర్యంలో జననేతకు నివాళులర్పించారు. ఆదిపూడి, యర్రంవారిపాలెం, దగ్గుబాడు ఎస్సీ కాలనీ, మెయిన్ రోడ్‌లో నాయకులు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. జరుబులవారిపాలెం సెంటర్, కారంచేడు కాలువ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మండల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు షేక్ మౌలాలీ, యార్లగడ్డ పాపారావు, సుధాకర్, అంజి, హరి, వెంకటేశ్వర్లు, వాసు, హరిప్రసాద్, కోటయ్య, ఎస్‌కే నాయబ్, గోపతోతి బాబూరావు, ముస్తఫా, తెలగతోటి జాన్, కొణిదెల జేమ్సు, గోగులమూడి నాగయ్య, బండారు ఏలియా, గోపతోటి రవిబాబు, మరియదాసు పాల్గొన్నారు.

■ పర్చూరు బొమ్మల సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహానికి క్షీరాభిషేకం చేసి వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ కొల్లా వెంకట్రావ్ మాట్లాడుతూ పేదల కోసం వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ఉప్పుటూరు, నాగులపాలెం, చెరుకూరు గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, సర్పంచులు మల్లా అంజమ్మ, బిరుదు నాగేంద్రం, నాయకులు గోపాలం లక్ష్మీ దీపక్, కథారి అప్పారావు, కోటా హరిప్రసాద్, గాజుల రమేష్, ముప్పాళ్ల రాఘవయ్య, తులసి శివనాగేశ్వరరావు, దాసరి వెంకట్రావ్, కొసనా రాంప్రసాద్, ఒగ్గిశెట్టి ప్రసాద్, తులసి నాగమణి, కట్టా రత్నరాజు, కూరాకుల ఇస్సాకు, మద్దిరాల శాంతారావు, కంచనపల్లి రమేష్, గేరా స్వరాజ్, మూలం రాజు కుమారస్వామి, ప్రభుదాసు పాల్గొన్నారు.

■ ఇంకొల్లులో మండల కన్వీనర్ బండారు ప్రభాకర్ ప్రధాన కూడలిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్ని పూర్ణారావు, షమీమ్, మాలిక్, జోగిపర్తి అయ్యప్ప, శ్రీనివాసరావు, మస్తాన్ బాబా, బ్రహ్మయ్య, రావి పెరయ్య, శంషుద్దిన్, సయ్యద్ సుభాని, పోపూరి మోహనరావు తదితరులు పాల్గొన్నారు. ఉప్పుటూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు, చెరుకూరులో వంకాయలపాడులో కే రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

■ చినగంజాం మండల కేంద్రంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి రైల్వే స్టేషన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అంబేడ్కర్ సెంటర్‌లో ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాదర్తి ప్రకాష్, అడివీధివారిపాలెంలో దైవాలరామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. రాజుబంగారుపాలెంలో కుక్కల రమణారెడ్డి, బక్కా వెంకారెడ్డి, ఆట్ల పోతురాజు, పులుగు కృష్ణారెడ్డి, మీసాల రవి, రాజు శ్రీనివాసరెడ్డి, బసవయ్య, రంగారెడ్డి, సత్తిరెడ్డి, శ్రీరాములురెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులరెడ్డి వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

ఆరోగ్య ప్రదాతకు ఘన నివాళులు..

అద్దంకి/అద్దంకి రూరల్/కొరిశపాడు/బల్లికురవ/మేదరమెట్ల: ఆరోగ్య ప్రదాత డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి అని నియోజవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా జే.పంగులూరు మండలంలోని రేణింగవరం, అలవలపాడు, చందలూరు, కొండమంజులూరు గ్రామాలలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. నార్నెవారిపాలెంలో ఎస్సీ సెల్ మండల కన్వినర్ సందిపోగు బుజ్జి ఆధ్వర్యంలో, బూదవాడ గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, నాయకులు పాల్గొన్నారు.

■ అద్దంకి మండలంలోని వెంకటాపురంలో గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. విప్పర్లవారిపాలెం, కొటికలపూడి, రామాయపాలెం,తిమ్మాయపాలెం, మణికేశ్వరం, చక్రాయపాలెం, సింగరకొండపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెం, కొమ్మాలపాడు, ఏల్చూరు, గురిజేవారిపాలెం గ్రామాలో నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

■ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని కొరిశపాడు మండలంలోని ప్రతి గ్రామంలో ఆయన అభిమానులు నీరాజనాలు పలికారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజాసంక్షేమ పథకాలను గుర్తుచేసుకున్నారు. రాచపూడి గ్రామంలో నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పమిడిపాడు ఎస్సీ కాలనీ మాదిగపల్లెలో వైఎస్సార్ అభిమానులు ఆయన 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేదరమెట్లలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలాగే కొరిశపాడు, బొడ్డువానిపాలెం, ప్రాసంగులపాడు, కృష్ణంరాజువారిపాలెం గ్రామాలలో గల వైఎస్సార్ విగ్రహాలకు అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

■ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని బల్లికురవ వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కష్టకాలంలో ఉన్న పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. పాతమల్లాయపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి కన్వీనర్‌తో పాటు, గ్రామ ఉపసర్పంచ్ కొండవర్తి శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు బండి గంగాప్రసాద్, కొండూరు నారయ్య, జూపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. కొణిదెన ఎస్సీ కాలనీలో విగ్రహానికి గల్లా విరాట్, జంధ్రాజుపల్లి చిన గురువయ్య, బండి హనుమంతరావు, జంధ్రాజుపల్లి దాసు, కొప్పరపాలెంలోని గ్రామం ఎస్సీ కాలనీలోని విగ్రహాలకు సర్పంచ్ వీ. అమల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి అంకయ్య, కూకట్లపల్లి కొమ్మినేనివారిపాలెం, కొప్పరపాడు, కొత్తూరు, వెలమవారిపాలెం, వల్లాపల్లి, కొమ్మినేనివారిపాలెంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

■ మార్టూరు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దగల వైఎస్సార్ విగ్రహానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ ఎంపీపీ భూక్య శాంతిబాయి మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి తదితర నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వెంకయ్య అనాథాశ్రమంలో పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. నాగరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ నరేంద్రబాబు ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్‌కు నివాళులర్పించారు. వలపర్ల, మార్టూరు విజయనగర్ కాలనీలో స్థానిక పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

■ యద్దనపూడి మండలంలోని గన్నవరంలో సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ, జేసీఎస్ కన్వీనర్ దూళ్లిపాళ్ల వేణు, చెరుకూరి వేణు, గడగొట్టు శ్రీను, దేవగిరి సుబ్బారెడ్డి, కాకాని లక్ష్మయ్య, చిమటవారిపాలెంలో సర్పంచ్ గనిపిశెట్టి వెంకాయమ్మ, సీనియర్ నాయకులు ముప్వల రాంబాబు, గనిపిశెట్టి వెంకట్రావు, జాగర్లమూడిలో వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, మానుకొండ శ్రీనివాసరెడ్డి, నక్కా పోతిరెడ్డి, పూనూరులో సర్పంచ్ మేకా సుధాకర్, పఠాన్ అయూబ్‌ఖాన్, తిరుమలశెట్టి రామకృష్ణ, బొబ్బేపల్లి శ్రీకాంత్, బొందు ఆనంద్, దేవగిరి సుబ్బారెడ్డి, కంచర్ల గోపయ్య, బేతపూడి అంజియ్య, బేతపూడి చిన్నా, ఎండ్లూరి నబీసాహెబ్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


చినగంజాంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


గన్నవరంలో వైఎస్సార్‌కు పూలమాలలు వేస్తున్న పార్టీ శ్రేణులు


పమిడిపాడు ఎస్సీకాలనీలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న అభిమానులు


మల్లాయపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మండల కన్వీనర్


జాగర్లమూడిలో జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

పేదలకు అన్నదానం


చీరాలలో అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు


మార్టూరు విజయనగర్ కాలనీలో మాట్లాడుతున్న నాయకులు

చీరాల: వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం డాక్టర్ అమృతపాణి యువసేన ఆధ్వర్యంలో శీలం చంటి, పేర్లి నాని ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. టీడీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ విగ్రహాలు లేకుండా చేయాలని చూస్తుందన్నారు. ప్రతి పేదవాడి గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.

మార్టూరు: విజయనగర్ కాలనీలో రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు అనిల్, సుబ్బయ్యల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులు నాయకులకు పంచిపెట్టారు. కాలనీవాసులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యనమదల గ్రామం ఎస్సీ కాలనీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా అంబేడ్కర్ యూత్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నక్కబొక్కలపాడులో వేడుకగా కొలుపులు


కోలాటంలో పాల్గొన్న కళాకారులు

బల్లికురవ: నక్కబొక్కలపాడు గ్రామంలోని గ్రామ దేవతలైన పోలేరమ్మ, అంకమ్మ, సీతాలమ్మ, మాలక్ష్మమ్మ కొలుపులకు ఇటీవల నిర్వహించారు. కొలుపులు సంబంధించి సోమవారం 16 రోజులు పండగ నిర్వహించారు. మహిళలకు ఆలయాల వద్దకు వెళ్లి పొంగళ్లుపెట్టి అమ్మవారికి నివేదించారు. రాత్రికి జరిగిన కోలాట ప్రదర్శన గ్రామంతోపాటు పరిపర గ్రామాల భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

సాక్షి ప్రతుల దహనం

వేటపాలెం: చీరాలలో కొండంత అవినీతి శీర్షికను ఆదివారం సాక్షి పత్రికలో ప్రచురితమైన కథనం చూసి ఆ పార్టీ నేతలు ఉండబట్టలేకపోయారు. తమ ప్రధాన నాయకుడిపై కథనం రావడంతో ఆగ్రహించిన టీడీపీ నాయకులు సోమవారం రాత్రి చీరాలలోని ఈపురుపాలెం, వేటపాలెం ప్రధాన సెంటర్‌లో సాక్షి పత్రిక ప్రతులను దహనం చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి ఆదుకోవాలని వినతి


తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

జే.పంగులూరు: దొంగలు తీసుకెళ్లిన ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. సోమవారం తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మట్లాడుతూ మండలంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫారాలకు దొంగల బెడద ఎక్కువ అయిందని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకెళ్లి నెలలు గడుస్తున్నా, అటు విద్యుత్ అధికారులుగాని, ఇటు పోలీసులుగాని సకాలంలో స్పందించడం లేదన్నారు. గత మూడేళ్లుగా మండలంలోని 25 ట్రాన్స్‌ఫారాలు దొంగతనానికి గురయ్యాయని చెప్పారు. రైతాంగానికి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వీరవల్లికృష్ణమూర్తి, గుడిపాటి మల్లారెడ్డి, ఆదూసాహెబ్, వెంకటేశ్వర్లు, హనుమంతురావు, సుబ్బారావు, శేషాద్రి, జాన్ తదితరులు ఉన్నారు.

సర్ది చెప్పేందుకు వెళ్లిన వ్యక్తిపై దాడి

బల్లికురవ: భార్యభర్తలు గొడవపడుతుంటే సర్ది చెప్పేందుకు వెళ్లిన దాయాదిపై తండ్రీ కొడుకులు దాడిచేశారు. ఈఘటన ఆదివారం రాత్రి మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో జరగ్గా బాధితుడు సోమవారం బల్లికురవ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ మస్తాన్‌రెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గొర్రెపాటి ఆదాం, రత్తమ్మ భార్యభర్తలు గొడవపడుతున్నారు. ఈక్రమంలో పక్కన నివాసం ఉండే దాయాది గొర్రెపాటి ప్రశాంతిబాబు గొడవెందుకు పడతున్నారని సర్ది చెప్పేందుకు ప్రయతించాడు. మా గొడవల్లో నువ్వెందుకు తలదూర్చుతావా అంటూ ఆదాం ఆయన కుమారుడు సంతోష్‌బాబులు కలిసి ప్రశాంత్‌బాబుపై దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మస్తాన్ రెడ్డి వివరించారు.

విద్యార్థులు మరింతగా రాణించాలి


కీర్తనను అవార్డుతో అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

బల్లికురవ: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో వరుసగా మూడు సంవత్సరాలుగా రాష్ట్ర జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి గ్రామానికి, పాఠశాలకు, మండలానికి పేరు ప్రఖ్యాతులు తేవటం అభినందనీయమని కొప్పరపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పీ. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాఠశాలలో 2023–24సంవత్సరానికి ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్న ఎస్ కీర్తన, జీ. కోటేశ్వరరావు, మరో ఎనిమిది మంది విద్యార్థులకు అవార్డులతో అభినందించారు. 2022–23 విద్యా సంవత్సరం ఎ. హేమ స్రవంతి జిల్లాస్థాయిలో మొదటిర్యాంకు, రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించనట్లు చెప్పారు. 2021–22లో కూడా పాఠశాల విద్యార్థులు ప్రతిభతో ఎన్‌ఎమ్‌ఎస్‌కు ఎంపికయ్యలని తెలిపారు. వీరందరకి సంవత్సరానికి 12 వేల చొప్పన నాలుగు సంవత్సరాలు పాటు స్కాలర్‌షిప్ అందుతుందని హెచ్‌ఎం వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీఎంసీ చైర్మన్ వైస్ చైర్మన్ డీ అంజయ్య, పి. వెంకటరావు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


అంబేడ్కర్ చిత్రపటానికి క్షీభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల: అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రూ.20 లక్షల సాయాన్ని ప్రకటించిన ప్రభుత్వాన్ని అభినందిస్తూ సోమవారం ముక్కోణం పార్కు సెంటర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అంబేడ్కర్, సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, జి.శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, కె.రజని, చంద్ర, నాగమల్లేశ్వరి, శివరామప్రసాద్, నాగేశ్వరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.